# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 308 | వరంగల్ | బుధవారం, 17 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులుగా మహేశ్ కుమార్ గౌడ్ విజయవంతంగా రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని వారి నివాసంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ కి పుష్పగుచ్ఛం అందజేసి, టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల కాలంలో పార్టీ సంస్థాగత బలోపేతం, కార్యకర్తలకు అండగా నిలవడం, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషిని అభినందించారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగుతోందని, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపుతూ పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తోందని, టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ సమన్వయంతో పార్టీ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కూడా పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రతి కార్యకర్తతో కలిసి ప్రజాసేవలో ముందుండి పనిచేస్తామని తెలిపారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మహేశ్ కుమార్ గౌడ్ గారు నిరంతరం శ్రమిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ సంస్థాగత బలోపేతం, రాబోయే కార్యక్రమాలపై వారు మహేశ్ కుమార్ గౌడ్ తో స్నేహపూర్వకంగా చర్చించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఆయన మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాభినందనలు తెలిపారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫామ్ ఆయిల్ సాగు చేసే రైతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, వెంటనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక ఫామ్ ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా వ్యవసాయ రంగంపై జరిగిన చర్చలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీ లలిత సహస్రనామ పారాయణం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా-హన్మకొండ రోడ్డులో గల గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లలిత సహస్రనామ పారాయణం కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు సామూహికంగా లలితా సహస్ర నామస్మరణ చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ పారాయణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు భక్తి భావంతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.





## తెలంగాణ విమోచన దినోత్సవంలో

# జిల్లాకు ఓ ప్రత్యేకత

- **భూస్వాములకు ఎదురొడ్డిన వీర వనిత ఐలమ్మ**
- **కడవెండి, పాలకుర్తి, విసునూరు కేంద్రాలుగా సాయుధ పోరాటాలు**



**పాలకుర్తి, జనగామ, పాలకుర్తి వాణి:** తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ జిల్లాకు ప్రత్యేకత ఉంది. కడవెండి, పాలకుర్తి, విసునూరు కేంద్రాలుగా పాలన కొనసాగింది. దొర రాపాక రామచంద్ర రెడ్డి, ఆమె తల్లి జానకమ్మ అరాచకాలు అప్పట్లో తారాస్థాయిలో కొనసాగాయి. ఆ సమయంలో రజాకర్ల ఆగడాలకు ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ. భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె అనేక పోరాటాలు చేశారు. పోరాట వీరులు ఎందరికో ఆశ్రయం కల్పించి అన్నం పెట్టి కడుపు నింపారు. పోరాటంలో వందల ఎకరాలను స్వాధీనం చేసుకుని వ్యవసాయం చేయించారు. ఫలితంగా విసునూరు దొర రామచంద్రారెడ్డి ఆమెను హతమార్చడానికి ఎన్నో ప్రయత్నాలు చేయగ చివరకు ఐలమ్మ ఓ బావిలో దాక్కుని పోరాటాన్ని సాగించారు.

**పోరాటంలో విసునూరుకు ప్రత్యేక స్థానం**

తెలంగాణ సాయుధ పోరాటంలో విసునూరుకు ప్రత్యేక ప్రస్థానం ఉంది. దేశ్ ముఖ్ రాపాక రామచంద్రారెడ్డితో ఆయన అమ్మ ఈ పల్లె కేంద్రంగా అరాచక పరిపాలన చేశారు. ఆనాడు సుమారు 60 గ్రామాలు వీరి ఆధ్వర్యంలో ఉండేవి. వారు నిర్మించుకున్న సు విశాలమైన గడి ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ఎత్తయిన పహారి గోడతో కూడిన మూడంతస్తుల భవనాన్ని దేశ విదేశాలతో తెచ్చిన సామాగ్రితో నిర్మించారు.

**రజాకార్ల పాలనలో దొరకు ఖచర బండి**

విసునూరు గడి భవంతిలో కచర బండికి ఓ ప్రత్యేకత ఉంది. దొర రాపాక రామచంద్రారెడ్డి ఈ బండి మీదనే ప్రతిరోజు గ్రామాలు తిరిగేవారు. కచ్చర బండి వచ్చిందంటే ఆ గ్రామస్తులు భయం గుప్పెట్లో ఉండేవారు. సామాన్య ప్రజలను అతి దారుణంగా హింసించి తాడుతో కట్టేసి ఈ బండి తోనే లాక్కెళ్లారు. వరకు రక్షణగా ప్రత్యేక పోలీసు బలగాలు ఉండేవని ఇప్పటికీ కొందరు గ్రామస్తులు ఆనాటి దుర్మార్గపు పాలనను గుర్తు చేసుకుంటూ చెబుతుంటారు.

**విసునూరు గడి.. అరాచకాలకు కేంద్ర బిందువు**

విసునూరు గ్రామంలో సువిశాలమైన 5 ఎకరాల ప్రదేశంలో గడిని 1935లో నిర్మించారు. దేశ విదేశాల నుంచి తెప్పించిన ప్రత్యేక సామాగ్రి, పరికరాలతో సుమారు మూడు అంతస్తుల్లో ఆనాడే కొలువైంది. ఇప్పటికీ చెక్కుచెదరని భవనంలో 32 గదులున్నాయి. ఎత్తయిన ప్రహరీ గోడ భవంతికి దొరలకు రక్షణగా ఉండేది. శత్రువులు దాడి చేసిన ఈ గోడను దాటి వచ్చే పరిస్థితి ఉండేది కాదు. అంత బలంగా నిర్మించారు.

## అంగన్వాడీ కేంద్రాలతోనే చిన్నారులకు సరైన పోషణ




**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని అంగన్వాడీ 04వ సెంటర్‌లో బుధవారం సర్పంచ్ దూలం మమత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కొడకండ్ల ఐసిడిఎస్ సీడీపీఓ చంద్రిక అన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ చంద్రిక మాట్లాడుతూ పోషకాహార లోపం కారణంగా ఎంతో మంది చిన్నారులు, మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం 'పోషణ మాసం' పేరుతో వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. చిన్నారులు, మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన పోషక విలువలున్న ఆహార పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమన్నారు.అనంతరం సర్పంచ్ దూలం మమత చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ICDS సూపర్‌వైజర్ సరళ, వివిధ అంగన్వాడీ కేంద్రాలకు చెందిన టీచర్లు, ఆయాలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన డీఎంహెచ్‌వో

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** పాలకుర్తిలోని CHC, పిహెచ్సి లను DM&HO వాణిశ్రీ బుధవారం సందర్శించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందిని సూచించారు. రికార్డులు, రిజిస్టర్ లను ఆమె పరిశీలించారు. పూర్తయిన పోస్ట్ మార్టమ్ భవనాన్ని పరిశీలించారు. ల్యాబ్ టెస్టుల రిపోర్ట్ లు సరియైన సమయం లో రోగులకు చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి పనులు వేగంగా పూర్తి చేసేలా ఉన్నతాధికారులకు సమాచారం చేరవేస్తానని ఆమె తెలిపారు. రోగులకు అన్ని రకాల సౌకర్యాలు, వసతులు కల్పిస్తామని వాణిశ్రీ తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది విధులపై కూడా ఆమె ఆరాధించారు. గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రతి వారం జరిగే జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించే సంత (అంగడి) లో మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రామ ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ కుమార్ భూమి పూజ చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.సంతలో అమ్మకం, కొనుగోలు దారుల, ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా రూ 3లక్షలతో మంజూరైన, మరుగుదొడ్లు నిర్మానానికి, స్థానిక ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ ముఖ్య అతిధిగా పాల్గోని, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆత్మ అభిమానమే ముఖ్యమని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో, జిపి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కత్తుల నరేష్, సలేంద్ర, రమా సోమన్న, వీరమనేని హనుమంతరావు, కత్తి దస్తగిరి, కమ్మగాని సుధాకర్ గౌడ్, నెమరుగమ్ముల శ్రీనివాసరావు, కామారపు సునీల్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మార్టం సౌకర్యం కల్పించాలి




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** అనేక ఏళ్లుగా మంజూరి అయ్యి ప్రజల సేవలో లో లేని పోస్ట్ మార్టమ్ సౌకర్యం కల్పించాలని ఆసుపత్రి లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కారం చేయాలనీ సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యధికారులను కలిసి వినతి పత్రం ద్వారా వివరించారు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య జిల్లా వైద్యాధికారులైన డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వాణి శ్రీ. డిసి హెచ్ ఎస్ డాక్టర్ సంధ్య,మెడికల్ సూపరింటే డెంట్ డాక్టర్ శ్రీనివాస్ లకు రాత పూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండల కార్యదర్శి కొనుకటి కళింగరాజు. కోతి సుధాకర్.గాయల బాబు. మంకాళి కార్తీక్. పెద్ది రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341